# డిసెంబర్ 23 నుంచి స్కైఫెస్ట్



స్కై ఫెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్, జయేశ్‌రంజన్ తదితరులు



బంజారాహిల్స్: రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌కు చెందిన చారిటబుల్ కార్యక్రమం స్పర్శ్ హాస్పైస్ ఆస్పత్రి నిర్వహణకు నిధుల సమీకరణలో భాగంగా డిసెంబర్ 23 నుంచి 27వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో స్కై ఫెస్ట్ 2015 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం తాజ్‌దక్కన్ హోటల్‌లో మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఒక ఉదాత్తమైన ఆశయం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి అందరూ చేయూతనందించాలని కోరారు. కార్యక్రమంలో జగదీష్ రామడుగు, రాంమోహన్‌రావు పాల్గొన్నారు.